జగన్ చేసేదే.. చెప్పారు!

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏ అంశాలైతే అమలు చేస్తారో వాటిని మాత్రమే చెప్పారని, ఆయన చెప్పారంటే చేస్తారని ప్రజలు పేర్కొంటున్నారు. శనివారం వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేశారు. వివరాలు వారి మాటల్లోనే...

బాబు ఏం చెప్పినా ప్రజలు నమ్మరు..



గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చ లేదు. ప్రస్తుతం ఎన్నికల్లో చంద్రబాబు ఏం చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరు. జగనన్న మహిళా సంఘాల రుణాలను మాఫీ చేసి మాట నిలుపుకున్నారు. ఇప్పుడు సున్నా వడ్డీ ఇస్తానని హామీ ఇచ్చారు. –విజయమ్మ, అప్పరాచెరువు, బత్తలపల్లి మండలం

జగనన్న మాటిస్తే తప్పడు



2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఏటా రూ.10 వేలు ఇచ్చారు. ఇప్పుడు కూడా ఏటా రూ.10 వేలు ఇస్తానని మేనిఫెస్టోలో ప్రకటించారు. మా కష్టాలను గుర్తించిన జగనన్నకు డ్రైవర్లు అందరూ అండగా ఉంటారు. జగనన్న మాట ఇస్తే తప్పడు.

–శ్రీరాములు, ఆటోడ్రైవర్, బత్తలపల్లి

అన్నదాతలకు భరోసా..



రైతు భరోసా పథకంతో రైతులకు భరోసా కల్పించారు జగనన్న. రైతు భరోసా కింద రూ.13,500లు చెల్లిస్తామని హామీ ఇచ్చి మాట నిలుపుకున్నారు. ఈ ఎన్నికల్లో రైతు భరోసా కింద రూ.16 వేలు ఇస్తామంటున్నారు. అంటే ఐదేళ్లలో రూ.80 వేలు రైతులకు రైతు భరోసా కింద లబ్ధి పొందుతారు. జగనన్న మాట ఇస్తే మాట నిలుపుకుంటారు. రైతులకు అండగా ఉంటారు.

–కమతం కాటమయ్య, రైతు, యర్రాయపల్లి, బత్తలపల్లి మండలం

వాహన మిత్రతో ఆర్థికభద్రత



వాహన మిత్ర పథకం కొనసాగింపుతో ఆటోడ్రైవర్లను ఆర్థికంగా ఆదుకున్నట్లే. వాహనాలకు ఎఫ్‌సీ లేదా మైనర్ రిపేరీలకు సకాలంలో డబ్బు అందుతోంది. దీన్ని కొనసాగించడం వల్ల ఆటో డ్రైవర్లకు ఎంతో మేలు చేకూరుతుంది. మేనిఫెస్టో మేరకు జగన్ అమలు చేసిన తీరు తాడనే నమ్మకం మాకుంది.

– శ్రీనివాసులు, ఆటోడ్రైవర్, గాండ్లపెంట

'చేదోడు' కొనసాగింపు హర్షణీయం



టైలర్లను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకం కొనసాగిస్తామని చెప్పడం హర్షణీయం. గత ఎన్నికల్లో హామీ మేరకు టైలర్లకు ఏటా రూ.10వేలు అందించారు. జగనన్న తోడు కింద సున్నావడ్డీ రుణాన్ని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. టైలర్ల జీవితాల్లో జగన్ వెలుగులు నింపుతున్నారు.

– అజంతా కృష్ణ, టైలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

డ్వాక్రా సంఘాలకు అండ



డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేసిన జగనన్న ఇప్పుడు రూ.3 లక్షల వరకు సున్నా వడ్డీ ఇస్తామన్నారు. తద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయి. అదే ఏడాదికి బయట వడ్డీ వ్యాపారస్తుల వద్ద వడీక్కి తెచ్చుకుంటే ధర్మ వడ్డీ అయినా రూ.లక్షకు రూ.24 వేలు చెల్లించాల్సి వస్తుంది. ఇలా మహిళా సంఘాలకు జగనన్న అండగా నిలుస్తున్నారు.

–లక్ష్మీ, మాజీ ఉపసర్పంచు, అప్పరాచెరువు, బత్తలపల్లి మండలం

పింఛన్ పెంపు హర్షణీయం



ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేల వైఎస్సార్ పింఛన్‌కానుకను 2024 మేనిఫెస్టో మేరకు రూ.3,500 పెంచుకుంటూ పోతామని చెప్పడం హర్షణీయం. చెప్పిన మాట మేరకు తప్పక అమలు చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చెప్పాడంటే చేస్తాడంతే.. మాలాంటి పేద కుటుంబాలకు పింఛన్ సొమ్ము ఆదుకుంటోంది. ముఖ్యమంత్రి రుణం ఎలా తీర్చుకోగలం.

– పూజారి సరస్వతి, గాండ్లపెంట

క్లుప్తంగా

మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం



ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ తనయుడు బీ.ఎస్.అఖిల్ ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని 16వ వార్డు ఇంచార్జ్ సంజయ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్. మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ రి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాదిక్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు షాను, నాసిర్, మురళి, ఓంప్రకాష్, షానవాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాషాఖాన్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు మదన్‌మోహన్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మౌలాలి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్ విడుదల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మక్బూల్

కదిరి టౌన్: క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్‌ను వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ శనివారం పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద ప్రతి ఒక్కరికీ సరళమైన భాషలో అర్థం అయ్యేలా గ్రంథాలు రూపొందించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కమిటీ సభ్యులు విశ్వమూర్తి, భీమరాజు, మురళి, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డిని మరోసారి గెలిపించండి



మామిళ్లపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి

కనగానపల్లి: రాప్తాడు నియోజకవర్గాన్ని ఫ్యాక్షన్‌కు దూరంగా అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి ఓటర్లను కోరారు. మండలంలోని మామిళ్లపల్లిలో శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. నవరత్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, వైస్ ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కమలనాభరెడ్డి, స్థానిక సర్పంచ్ ఓబిరెడ్డి, నాయకులు కె. రామలింగారెడ్డి, తిరుపాలు, విజయ్‌కుమార్‌రెడ్డి, దాసరి రామక్రిష్ణ, సూర్యశేఖర్‌రెడ్డి, నాగప్ప, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచారం



మారప్పగారిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎస్‌ఎండీ ఇస్మాయిల్, నాయకులు

తనకల్లు: బాలసముద్రం పంచాయతీలోని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నేతలు శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, అడ్వొకేట్ బడా నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, నీలకంఠారెడ్డి, కొండా మల్లికార్జున, సిద్దారెడ్డి, బాబాఫక్రుద్దీన్, రహంతుల్లా, పూల శంకర్, ముస్తఫా, తాహీర్, శ్రీరాములు, అబ్దుల్, ఇటుక వెంకటరమణారెడ్డి, కొండ్ల సుధాకర్, అయూబ్, వెంకటనారాయణ, అశోక్‌రెడ్డి, సంజీవరెడ్డి దేశాయ్, శ్రీకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, బీఎస్ కలాం, మాధవరెడ్డి, శంకర్‌రెడ్డి, చిన్నపరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి,వాల్మీకి సుధాకర్, రెడ్డిపీరా, జవహర్, బీరప్ప, రమణారెడ్డి పాల్గొన్నారు.

కేతిరెడ్డిని మరోసారి గెలిపించుకుందాం



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ప్రజలను కోరారు. పట్టణంలోని 7వవార్డు కేశవనగర్‌లో శనివారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ధర్మవరంలో కేతిరెడ్డి ఎమ్మెల్యే కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు కత్తె ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ గద్దం రంగ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కదిరి అర్బన్: గంగన్నగారిపల్లికి చెందిన ఎల్.మోహన్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబానికి రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా. బత్తల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్



మక్బూల్ అహ్మద్‌కు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎన్‌పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంతో పాటు ఎస్.రెడ్డివారిపల్లిలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణ నాయుడు, రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, యువ పారిశ్రామికవేత్త ఎం.హరీష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి, గజమాలలతో నాయకులను సత్కరించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్. మక్బూల్‌అహ్మద్ ప్రతి గడపను సందర్శించి 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం సాగించారు.

విద్య, వైద్య రంగాలు బలోపేతం..

ప్రచారం అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ఇంటి ముంగిటకే వచ్చిందన్నారు. విద్య, వైద్య రంగాలు బలోపేతమయ్యాయని, పేదల పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతోందని తెలిపారు. అలాగే పేదవారికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరం అండగా ఉందామని అన్నారు. టీడీపీ మాయమాటలు నమ్మవద్దని కోరారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, ఉపసర్పంచులు ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నబీసాబ్, సామిరెడ్డి, రామక్రిష్ణ, వాటర్‌షెడ్ చైర్మెన్‌లు క్రిష్టారెడ్డి, ఓబుళరెడ్డి, ఓబుళరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీలు జి.పుల్లారెడ్డి, సోమిరెడ్డి, గ్రామకన్వీనర్లు అస్లం, వెంకటేశ్వర్లు, కృష్టారెడ్డి, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్లు భాస్కర్, సుహేల్‌ఖాన్, మాజీ మండల కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, నాయకులు తిరుమలనాయుడు, నారాయణస్వామి, ఎం.పుల్లారెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఎం.మహేశ్వర రెడ్డి, రఘునాథ, ఆటోకిష్టా, అంజి, గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆంజన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీరాములు, రామచంద్ర, అనిల్‌నాయుడు, సిద్దారెడ్డి, విజయారెడ్డి, బాబాఫక్రుద్దీన్, బాబావలి, బాషావలి, సలీం, ఆంజినప్పనాయుడు, మాధవరెడ్డి, సత్యనారాయణరాజ్, రెడ్డప్ప, గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్, హరిప్రసాద్ రెడ్డి, కలాం, అంగడి క్రిష్టారెడ్డి, శ్రీహరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా చేరికలు



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన నాగలూరు గ్రామస్తులు



వైఎస్సార్‌సీపీలోకి చేరిన గొట్లూరు గ్రామస్తులు



కుణుతూరు గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కేతిరెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరుతున్నారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గొట్లూరుకు నల్లబోయినపల్లి నారాయణస్వామి, చిన్న నారాయణస్వామి, బొగ్గుమహేంద్ర, బాలగొండ్ల వెంకటేశ్, బెల్లం రాజేంద్రతో పాటు 20 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగలూరు నుంచి భూషణ, బయన్న, ఆది, మోహన్, నాగేంద్ర, ధనుంజయ, సంజీవ్‌తోపాటు 30 కుటుంబాలు, కుణుతూరు నుంచి చంద్రశేఖర్, జే. శ్రీనివాసులు, ఈ. శ్రీనివాసులు, ఆదినారాయణ, వెంకటనారాయణ, రమణ, శేషాద్రి, వెంకటేష్, వెంకటనారాయణ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన అందించిన సీఎం వైఎస్ జగన్ నవరత్నాల పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల మద్దతులో బలమైన పార్టీ అయిన వైఎస్సార్‌సీపీని ఢీకొట్టేందుకు చంద్రబాబుకు బలం సరిపోక పొత్తులతో కుట్రలు చేస్తున్నారన్నారు. సమష్టి కృషితో వైఎస్సార్‌సీపీకి అఖండ విజయాన్ని అందించాలన్నారు. వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నకృష్టారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్లూరు మారుతి, బుచ్చిరెడ్డిగారి ప్రభాకర్‌రెడ్డి, ఈడిగ వెంకటరమణ, వేణు పాల్గొన్నారు.

నేడు లింగారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రచారం

బత్తలపల్లి: లింగారెడ్డిపల్లిలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ప్రలోభాలకు లొంగం.. వైఎస్సార్‌సీపీలో ఉంటాం



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్సార్ సీపీలో చేరుతున్న గ్రామస్తులు

బత్తలపల్లి: తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగేది లేదని, తాము వైఎస్సార్‌సీపీతోనే, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో ఉంటామని సంగాల తాండ వాసులు పేర్కొన్నారు. శనివారం ధర్మవరంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వగృహంలో సంగాల పంచాయతీ సంగాల తాండాకు చెందిన 20 కుటుంబాలు తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ నెల 24న పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగేది లేదని గోగుల నారాయణస్వామి, గోగుల శివయ్య అనుచరవర్గం గ్రామానికి చెందిన సర్పంచు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు సూర్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డిలతో ఎమ్మెల్యేను కలిసి వివరించారు. తాము వైఎస్సార్‌సీపీయేనని, అందులోనే కొనసాగుతామన్నారు. కేతిరెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. అనంతరం వారికి కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలోకి జోరుగా వలసలు



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన తగరకుంట టీడీపీ నాయకులు



కేఎస్ పాళ్యం, శివపురం కొట్టాల గ్రామాల్లో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిన కార్యకర్తలు

కనగానపల్లి: రాప్తాడు నియోజకవర్గంలో ప్రతిపక్ష టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని తగరకుంట, కేఎస్ పాళ్యం, శివపురం కొట్టాల గ్రామాల నుంచి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. తగరకుంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అక్బర్ బాషా, కురుబ వన్నూరు స్వామి, వడ్డే ఎర్రిస్వామి, చాకలి చిరంజీవి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి తోపుదుర్తి గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకున్నారు. అలాగే కేఎస్ పాళ్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు పసుల నగేష్, అంకె రామాంజి, హరి, నారాయణప్ప, లక్ష్మీదేవి, ముక్కమ్మ, పేరూరు సరస్వతి, నాగలక్ష్మి, శివపురం కొట్టాలకు చెందిన బోయ లింగమయ్య, సరోజమ్మ, రమణమ్మ, వెంకటేష్, మహేష్, సాయిలీల వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా కేఎస్ పాళ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాట తప్పని నేత సీఎం జగన్

రామగిరి: 30 ఏళ్లుగా చుక్కనీరు లేక కళ తప్పిన పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పెదయ్యగారి కొట్టాల, మక్కినవారి పల్లి, చిన్నకొండాపురం, పెద్దకొండాపురం, దుబ్బార్లపల్లి, ఆర్.కొత్త పల్లి, కానుగులకుంట, రామగిరి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ ఏదైనా హామీ ఇస్తే తప్పక నెరవేర్చుతారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతూ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పటికే రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్‌కు రైతులు భూములిచ్చారని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతాల్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 7,000 మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. త్వరలోనే బంగారు గనులను తెరిపించి ప్రజలకు ఉపాధి కల్పిస్తామన్నారు. పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీలు నాగార్జున, మారుతి, మండల కన్వీనర్లు కర్రా హనుమంతరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్దన్న, చెన్నకేశవ రెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, మండల కో–ఆప్షన్ మెంబర్ ముజుబుర్, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, దాసరి మోహన్, రామాంజనేయులు, జనార్దన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



దుబ్బార్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: పేదలకు పథకాలు సక్రమంగా అందాలంటే తిరిగి వైఎస్ జగన్ సీఎం కావాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. కేఎస్ పాళ్యంలో శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనను, సీఎం జగన్ పాలనను బేరీజు వేసుకుని ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో ఎటువంటి ఫ్యాక్షన్ ఘర్షణలు లేకుండా ప్రజలంతా ప్రశాంతంగా జీవనం సాగించేలా పాలన చేశామన్నారు. జెడ్పీటీసీ మారుతిప్రసాద్, ఎంపీపీ భర్త నాగముని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక







వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ , టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్ అహ్మద్ , పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 13, 14, 32వ వార్డులకు చెందిన 30 మంది యువకులు సయ్యద్ బాబాజన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్‌మక్బూల్ అహ్మద్ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలోకి చేరిన వహీద్ అలీ, బాబాజన్, ఫరూక్, యాసిన్, సాదిక్, ముబారక్, రియాజ్, జబీవుల్లా, ఫయాజ్, సనావుల్లా, ఉస్మాన్, సయ్యద్, బాషా, షబ్బీర్, ఖాదర్‌బాషా, గౌస్, ఇబ్రహీం, షంషీర్, నూరుద్దీన్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మక్బూలఅహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు

గాండ్లపెంట: కురుమామిడి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త చెన్నక మల్లికార్జున టీడీపీని వీడి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాడు. ఈ సందర్భంగా మక్బూల్ ఆయనకు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మండల కన్వీనర్‌తో పాటు పలువురు మండల వైఎస్సార్‌సీపీనాయకులు పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీని నుంచి..

ఎన్‌పీకుంట: మండల కేంద్రంతో పాటు ఎస్.రెడ్డివారిపల్లి, మరికొమ్మదిన్నె గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు టీడీపీ, బీజేపీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ సమక్షంలో టీడీపీ, బీజేపీ పార్టీలకు చెందిన హనీఫ, ఖలీల్, హీరా, ముస్తఫా, లక్ష్మీరెడ్డి, నాగిరెడ్డి, ఆది, మహబూబ్‌బాషా, బాబావలి, సొల్ల, బాను, పక్కీర, ఇంతియాజ్, టోపివలి, అహ్మదుల్లా, మహమ్మద్, సహదేవ, శివ, ఆంజినేయులు, వినోద్, లోకేష్, గంగయ్య, బాలాజి, నరేష్, వెంకటస్వామి, కల్యాణ్, వంశీ, రవి, రాధమ్మ, కావేరి తదితరులు పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, షామీర్‌బాషా, సత్యనారాయణరాజ్, మాజీ ఎంపీపీ సామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.